పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

జన్నారం,ఆగస్ట్ 30 (వుదయం విలేఖరి)

పేద ప్రజలకు అండగా తమ ప్రభుత్వం పని చేస్తుందని నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే పటేల్ అన్నారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన దుర్గం లింగారెడ్డి అనారోగ్యంతో బాధ పడుతూ శస్త్రచికిత్స అవసరమైన పరిస్థితిలో ఉన్నారు.హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి వైద్యులు శస్త్రచికిత్సకు సుమారు రూ.4 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.నిరుపేద కుటుంబానికి చెందిన లింగారెడ్డి పరిస్థితిని తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే,నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్, చికిత్సకు అవసరమైన రూ.4 లక్షల మొత్తానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసీ మంజూరు చేయించేలా చొరవ తీసుకున్నారు.పేదల వైద్య అవసరాలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే చొరవపై లింగారెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే సంజయ్

ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణ యజమానులకు నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల ఆగస్టు 30 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల నియోజకవర్గంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గాదె అన్నపూర్ణ సంతోష్ ల ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ వేడుకలు ఆదివారం నిర్వహించగా ఇట్టి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఇందిరమ్మ ఇండ్ల కు కరెంట్ స్తంభాల ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేస్తుందని సంబంధిత కరెంట్ అధికారులతో మాట్లాడి కరెంట్ పోల్ వేయాలని ఆదేశించారు జగిత్యాల కు రెండవ విడత 2వేల ఇళ్లు మంజూరు అయ్యాయని ఇందిరమ్మ ఇండ్ల చివరి బిల్లు మంజూరు కు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన బాకాయిలు విడుదల కాలేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం బిల్లు ప్రభుత్వమే చెల్లింపులు చేస్తోందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ రెడ్డి ఉప సర్పంచ్ అనిత గంగాధర్ బియ్య సాగర్ పన్నాల మహిపాల్ రెడ్డి కోడిపెల్లి సురేష్ దుమాల రాజేష్ గిద్దె శంకరయ్య నక్క అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలి

అసెంబ్లీలో తీర్మానం చేయాలి

జన్నారం, ఆగస్ట్ 30 (వుదయం విలేఖరి)

కవ్వాల్ టైగర్ జోన్ ను రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, కోర్ సెన్సిటివ్ జోన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సామాజిక పోరాట సమితి ఆధ్వర్యంలో శ్రీరాముల భూమాచారి చేపడుతున్న పోరాటానికి సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు ఆదివారం మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఖాజా మహమ్మద్ మాట్లాడుతూ కోర్ సెన్సిటివ్ జోన్ పేరుతో జన్నారం రేంజ్ లో సస్పెండ్ చేసిన అటవీ శాఖ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.సస్పెన్షన్ కాలానికి సంబంధించిన పూర్తి జీతాలను చెల్లించాలని కోరారు.మంచిర్యాల జిల్లా అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు శనిగరపు వెంకటేష్ మాట్లాడుతూ కవాల్ టైగర్ జోన్, కోర్ సెన్సిటివ్ జోన్ కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధికి,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను తరలించేందుకు అటవీ శాఖ అధికారులు అనుమతులు ఇవ్వాలని కోరారు. ప్రజల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా నిబంధనలను సరళీకరించాలని అన్నారు. జన్నారం మీదుగా ఉట్నూర్ వరకు ఫోర్ లైన్ ప్రధాన రహదారిని ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.సామాజిక పోరాట సమితి నాయకులు శ్రీరాముల భూమాచారి మాట్లాడుతూ తన పోరాటానికి మద్దతు తెలిపిన సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.కవాల్ టైగర్ జోన్, కోర్ సెన్సిటివ్ జోన్ సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం మండల అధ్యక్షులు కోరుట్ల శంకరయ్య, జిల్లా విద్యార్థి సంఘం ఏఐఎస్ఏ అధ్యక్షులు బొమ్మిడి అభినయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు రామ్ చరణ్,పార్టీ నాయకులు బొమ్మిడి శ్రీను,బొమ్మిడి రవి, సుల్వరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ చికోటి నాగలక్ష్మి–జయ ప్రదీప్

నిజాంసాగర్ ఆగస్టు 30(వుదయం ప్రతినిధి):

నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామానికి చెందిన చిన్నోళ్ల గంగారం–బాలమణి దంపతుల కుమారుడు బాలకృష్ణ, మౌనికల వివాహ వేడుక ఆదివారం మద్నూర్ మండల కేంద్రంలోని మీఖిల్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తుల సమక్షంలో వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పీటీసీ చికోటి నాగలక్ష్మి –జయ ప్రదీప్ హాజరై నూతన వధూవరులు బాలకృష్ణ–మౌనికలను ఆశీర్వదించారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాగి గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు గుర్రపు వెంకటేశం, చంద్రకళ నూతన వధూవరులు బాలకృష్ణ–మౌనికలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షించారు.

నాగిరెడ్డిపేట్‌లో బీజేపీ కార్యాలయం ప్రారంభం

నాగిరెడ్డిపేట్,వుదయం

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని పార్టీ రాష్ట్ర నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు రాజుమోహన్ రెడ్డి, దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మండ్లు, మండల అధ్యక్షులు శ్రీనివాస్, బీజేపీ నాయకులు కొండ మీరాతాయి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నూతన కార్యాలయం ద్వారా పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వేదికగా కార్యాలయం నిలవాలని నాయకులు ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం బీజేపీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని డా. పైడి ఎల్లారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఎస్ ఐ ఆర్ అంశంపై సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని, గ్రామాల్లో BLA–2లు అప్రమత్తంగా ఉండి అవసరమైన పత్రాలను సంబంధిత అధికారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు సూచించారు.

అనంతరం గోపాల్‌పేట్ గ్రామంలోని బూత్ అధ్యక్షుడు రాములు ఇంట్లో బీజేపీ నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి, నీలం చిన్న రాజులు కార్యకర్తలతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, కిషన్, రాజగంగాధర్, గోపాల్, అంజయ్య, ఈశ్వర్‌తో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమాజ ప్రయోజనాల కోసమే ఎమ్మార్పీఎస్ ఉద్యమం

- వర్గీకరణతో ఉద్యమం ఆగదు...
- ప్రజా సంక్షేమమే తదుపరి లక్ష్యం
- రాష్ట్ర నాయకులు చెట్టు పెళ్లి లక్ష్మణ్

కోరుట్ల ఆగస్టు 30 (వుదయం ప్రతినిధి)

ప్రజా సంక్షేమమే ఇక ఎమ్మార్పీఎస్ లక్ష్యం అని ఎస్సీ వర్గీకరణ సాధించినంతమాత్రాన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ముగియదని ఇకపై సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమ కథలాపూర్ సంక్షేమం వారి సమస్యల పరిష్కారమే ఉద్యమ ప్రధాన లక్ష్యమని ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ రాష్ట్ర నాయకులు చెట్టు పెళ్లి లక్ష్మణ్ మాదిగ అన్నారు ఆదివారం కథలాపూర్ మండల కేంద్రం లో ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా మాజీ అధికార ప్రతినిధి కాశవత్తుల లక్ష్మీరాజం అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశానికి ముఖ్యఅతిథులుగా చెట్టుపెళ్లి లక్ష్మణ్ కాశవత్తుల లక్ష్మీరాజం మాదిగలు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వేములవాడ నియోజకవర్గం లోని కథలాపూర్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ నూతన మండల గ్రామ కమిటీల నిర్మాణం చేపడుతున్నామన్నారు ఇందులో భాగంగానే కథలాపూర్ మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ మండల కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు వర్గీకరణతోనే ఉద్యమం ఆగదని ప్రజా సంక్షేమమే తదుపరి లక్ష్యమని లక్ష్మణ్ లక్ష్మీరాజం లు అన్నారు కేవలం మాదిగలకే పరిమితం కాకుండా అన్ని అణగారిన వర్గాల కోసం ఎమ్మార్పీఎస్ సామాజిక మానవ పోరాటాలు నిర్వ హించిందన్నారు అందుకే ఇతర కుల ఉద్యమ సంఘాలకు కూడా ఎమ్మార్పీఎస్ ఆదర్శంగా నిలిచిందని చెట్టు పెళ్లి లక్ష్మణ్ అన్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కథలాపూర్ మండల అధ్యక్షులు మారంపల్లి వినోద్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32ఏళ్లుగా ఎన్నో ఒడిదు దుకులు కుట్రలు వెన్నుపోట్లు ఎదురైనా మాదిగ సమాజం అండతో ఉద్యమం ముందుకు సాగిందన్నారు ఈకార్యక్రమంలో మండల అధికార ప్రతినిధిగా పొడిటి అర్జున్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా నక్క శంకర్ మాదిగ కొత్తూరు నవీన్ మాదిగ లు మండల ఉపాధ్యక్షులుగా తరి పృథ్వీరాజ్ మాదిగ ఆయిల్ వార్ కిరణ్ ఎర్ర అంజయ్య లు కోశాధికారిగా తుర్తి దేవేందర్ మాదిగ కార్యదర్శులుగా గజ్జల అశోక్ మాదిగ లింగంపల్లి నర్సయ్య మాదిగ పానుగంటి అజయ్ మాదిగ బోయిని జలపతి మాదిగ సహాయ కార్యదర్శిలుగా రాగుట్ల తిరుపతి మాదిగ బొడ్డు గణేష్ మాదిగ బాపురపు నరేష్ మాదిగ కార్యవర్గ సభ్యులు సుంకే శ్రీకాంత్ చౌలమద్ది శంకర్ తెడ్డు గంగారెడ్డి నల్ల నరేందర్ దయ్యాల నారాయణ మాదిగ సింగారపు గంగారెడ్డి మాదిగ దయ్యాల నరేష్ మాదిగ రాగుట్ల లింగం మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ఫేజ్–2 అత్యంత కీలకం

- అర్హులైన ఒక్క ఓటు కూడా పోకుండా చూడాలి
- కంది శ్రీనివాసరెడ్డి

ఆదిలాబాద్, ఆగస్టు 30(వుదయం ప్రతినిధి):

ఎస్ఐఆర్ రెండో దశలో అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడేందుకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి సూచించారు. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బీఎల్ఏ–2లు, సూపర్‌వైజర్లు, కోఆర్డినేటర్లు, మండల, పట్టణ, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ఫేజ్–2 కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండో దశలో సుమారు 85 వేల మందికి నోటీసులు అందనున్న నేపథ్యంలో ప్రతి బూత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నోటీసులు అందుకున్న వారి వివరాలను బూత్‌ల వారీగా సేకరించి, అవసరమైన ధ్రువపత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించేలా సహకరించాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, మైనారిటీలు, నిరక్షరాస్యులు ఓటు హక్కును కోల్పోకుండా పార్టీ శ్రేణులు బాధ్యతగా పనిచేయాలన్నారు. నిరక్షరాస్యులకు నోటీసులు వస్తే వారికి అండగా నిలిచి, ధ్రువపత్రాల సమర్పణలో సహకరించాలని చెప్పారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు లేకపోతే తిరిగి నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆదిలాబాద్ పట్టణంలోని అనామలీస్ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కంది శ్రీనివాసరెడ్డి సూచించారు. ఎన్నికల్లో డబ్బే ప్రధానమేమీ కాదని, ప్రజలతో మంచి మాట, మంచి సంబంధాలు కూడా ప్రభావం చూపుతాయని అన్నారు. ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్ సంతోష్‌రావు, మాజీ డీసీసీబీ చైర్మన్ ముదుపు దామోదర్‌రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ షాహిద్ అలీ, లీగల్ సెల్ చైర్మన్ మంగేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాల ధర పెంపుపై కోరుట్ల డెయిరీ అండ్ మిల్క్ హౌస్ యూనియన్ కీలక నిర్ణయం

కోరుట్ల.ఆగస్టు 30 (వుదయం ప్రతినిధి)

పాడి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కోరుట్ల డెయిరీ అండ్ మిల్క్ హౌస్ యూనియన్ ఆధ్వర్యంలో పాల ధరను పెంచాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు పశువుల దాణా పశువుల మేత వైద్య ఖర్చులు నిర్వహణ ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత పాల ధరలతో పాడి రైతులకు ఆశించిన స్థాయిలో ఆదాయం లభించడం లేదని యూనియన్ సభ్యులు తెలిపారు పాడి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చర్చించిన అనంతరం రైతులకు న్యాయమైన ధర అందించాలనే ఉద్దేశంతో పాల కొనుగోలు ధరను 100 రూపాయలు లీటర్ కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు యూనియన్ ప్రతినిధులు వెల్లడించారు.

మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన నాయకులు

నాగిరెడ్డిపేట్,వుదయం

నాగిరెడ్డిపేట్ మండలం గోపాల్‌పేట్ గ్రామంలోని బూత్ అధ్యక్షుడు రాములు ఇంట్లో ఆదివారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పైడి ఎల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజు కార్యకర్తలతో కలిసి కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి వివిధ అంశాలపై చేసిన ప్రసంగాన్ని నాయకులు, కార్యకర్తలు విన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, యువత, రైతులు, మహిళలు, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో 'మన్ కీ బాత్' కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు రాజుమోహన్ రెడ్డి, దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మండ్లు, మండల అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బాలయ్య, దేవిసింగ్, గోపాల్ గౌడ్, మండల సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డితో పాటు వివిధ గ్రామాలకు చెందిన బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

జగిత్యాల ఆగస్టు 30 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణ వర్తక సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ వస్త్ర వ్యాపార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమతాల శ్రీనివాస్ తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి భోగ శ్రావణి తదితరులు హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సామల నటశేఖర్ పాటు నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు నూతన కార్యవర్గ సభ్యులకు అతిథులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ వస్త్ర వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు సంఘ సభ్యులందరినీ కలుపుకొని వస్త్ర వ్యాపార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు అనంతరం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ వస్త్ర వ్యాపారుల సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ఐక్యంగా ముందుకు సాగాలన్నారు నూతన కార్యవర్గం వ్యాపారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సంఘానికి మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులు కస్తూరి శశిధర్ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మానుపల్లి శ్రీనివాస్ గుండేటి వెంకటరమణ ప్రధాన కార్యదర్శి సాముల నరేష్ సహాయ కార్యదర్శులు అనుమల్ల శ్రీనివాస్ శిరిపురం నాగభూషణం కోశాధికారి గుండేటి ప్రసాద్ కార్యవర్గ సభ్యులు చౌటపల్లి నరేష్ అలుసు రాంప్రకాశ్ ఎద్దెపల్లి రాజేంద్రప్రసాద్ గట్టు జలేందర్ ఆడెపు శ్రీనివాస్ పీరాల రాంప్రసాద్ గౌరవ సలహాదారులు మంచాల రాంగోపాల్ బట్టి శంకర్‌రావు భోనగిరి రమేష్ అల్లే చంద్రశేఖర్ వస్త్ర వ్యాపార సంఘం సభ్యులు పట్టణ వర్తక సంఘం ప్రతినిధులు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల , ఆగస్టు 30 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణ పద్మనాయక ఏసి కళ్యాణ మంటపంలో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి గణేష్ ఉత్సవ కమిటీ జగిత్యాల ఆధ్వర్యంలో ఆదివారం నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాగర్ రావు ప్రధాన వేణుగోపాల్ రావు ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాగి రామారావు కార్యవర్గ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్యం

10 మంది నిరుపేదలకు వైద్యం అందించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల ఆగస్టు 30 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణ పావని కంటి ఆసుపత్రి ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 10 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ సీనియర్ నాయకులు బండ శంకర్ శ్రీనివాస్ రావు ఏనుగుల రాజు ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం

రామడుగు, ఆగస్టు 30 (వు దయం)

కరీంనగర్ జిల్లాగంగాధర మండలం మధురానగర్‌లో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగపేట గ్రామానికి చెందిన లింగాల దేవమ్మ మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన మరో వ్యక్తి గాయపడ్డారు.ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికవర్ ఆసుపత్రి కి వెళ్లి బాధితులను పరామర్శించి చికిత్స పొందుతున్న క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగించిన ఎస్ఐ రాజవర్ధన్

దండేపల్లి: ఆగష్టు 30(వుదయం విలేకరి)

దండేపల్లి మండలం తాళ్ళపేట గ్రామానికి చెందిన కుడిమేత లక్ష్మన్, గత నెల 10 వ తేదీన తాళ్ళపేట లోని వారసంతకు వెళ్ళినప్పుడు అతని వద్ద ఉన్న రెడ్మి మొబైల్ వారసంతలో ఎక్కడో పోయిపోయింది అట్టి విషయాన్ని దండేపల్లి పోలీస్ స్టేషన్‌లో తెలియజేసి దరఖాస్తు ఇవ్వగా,దండేపల్లి ఎస్ఐ రాజవర్ధన్ సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను గుర్తించి, ఆదివారం బాధితునికి అప్పగించినారు . బాధితుడు లక్ష్మణ్ ఎస్ఐ కి కృతజ్ఞతలు తెలిపాడు.

ఆర్థికం గా ఆదుకోండి కొత్త జీవితాన్ని ప్రసాదించండి

మెటుపల్లి ఆగస్టు 30 వుదయం ప్రతినిధి



నిరుపేద కుటుంబానికి జరిగిన రోడ్డు ప్రమాదం తో దవాఖాన పలైన కుటుంబానికి ఆర్థిక భరోసా ఇచ్చి ఆదుకోవాలని వేడుకుంటున్న రాము, వివరాలోకి వెళ్ళితే నిర్మల్ పట్టణం కు చెందిన రాము కొంత కాలం మెటుపల్లి పట్టణం లోని యస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీస్ లో ఆఫీస్ బాయి గా పని చేసాడు, కాని వచ్చే జీతం సరిపోక గత 3 నెలల క్రితం నిర్మల్ వెళ్ళాడు,వారం రోజుల క్రితం నిర్మల్ నుండి ఆర్మూర్ కు బైక్ పై వస్తున్నప్పుడు కుక్క ను తప్పించే క్రమంలో బైక్ పైనుండి భార్య భర్తలు క్